అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 267 | 08-11-2025 శనివారం | ఎడిటర్ : పిట్లల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొడిగింపులకు కిషన్ రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

## హైదరాబాద్ అభివృద్ధికి

# ఆ ఇద్దరే అడ్డంకి

2 లో..

రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపిలో 2004-2014 మధ్య కాలం లోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు.



## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా



## దిల్లీ ఎయిర్ పోర్ట్‌లో సాంకేతిక సమస్య

విమానాల రాకపోకలకు అంతరాయం

2

## ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి,

# నా మిత్రుడు

- 2026లో భారత్‌లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



అమెరికా- భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు.

వార్త 2లో

2



## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.

## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్

# రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



వార్త 2లో

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

### సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై కమిషనర్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు.






7 లో..

## వందేమాతరంతో

# ఆత్మవిశ్వాసం

అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా
వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి.



7 లో..

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

## ప్రైవేట్ కాలేజీల సమాఖ్యకు చుక్కెదురు

### అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు

ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి

హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్

నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు

మూసీ పునరుద్దరణ, మెట్రో పొడిగింపులకు కిషన్ రెడ్డి అడ్డు

జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు

ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా

ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004–2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు.కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ,బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. భవిష్యత్ కోసం జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా

విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు

ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి

రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు

ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సాంకేతిక సమస్య

విమానాల రాకపోకలకు అంతరాయం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో



ఒకటైన ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. తాము ప్రయాణిస్తున్న విమానం రన్‌వేపై అరగంటకు పైగా నిలిచిపోయిందని, ఏటీసీ సిస్టమ్‌లో సమస్య వల్లే ఈ జాప్యం జరిగిందని సిబ్బంది తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్లిచ్ కారణంగా విమానాల రాకపోకలు రెండింటికీ కొంతసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. సాంకేతిక బృందాలు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, త్వరలోనే కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని ఎయిర్ ఇండియా సిబ్బంది ప్రయాణికులకు సర్దిచెప్పారు. ఆశ్చర్యకరంగా ఇదే విమానాశ్రయంలో ఇలాంటి సాంకేతిక సమస్య తలెత్తడం ఈ వారంలో ఇది రెండోసారి. కేవలం రెండు రోజుల క్రితం, బుధవారం నాడు కూడా ఇదే తరహాలో సమస్య తలెత్తగా, దాన్ని పరిష్కరించినట్లు, కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలతో ముందుకు సాగవచ్చని కూడా సూచించారు. బుధవారం నాటి సమస్యపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ.. థర్డ్–పార్టీ కనెక్టివిటీ నెట్‌వర్క్‌లో సమస్య కారణంగా కొన్ని ఎయిర్‌లైన్స్‌తో పాటు తమ చెక్–ఇన్ సిస్టమ్‌లు కూడా ప్రభావితమయ్యాయని, అందుకే విమానాలు ఆలస్యమయ్యాయని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. సిస్టమ్‌ను పునరుద్ధరించామని, అయితే పరిస్థితి చక్కబడే వరకు కొన్ని విమానాలు ఆలస్యంగా నడవొచ్చని వివరించింది. అయితే, అంతా సర్దుకుందని ప్రకటించిన రెండు రోజులకే అదే తరహా సమస్య పునరావృతం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. తాజా ఘటనపై ఎయిర్‌లైన్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

2026లో భారత్ లో పర్యటిస్తా

వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా

డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అమెరికా– భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

ట్రంప్ వ్యాఖ్యలకు విదేశాంగశాఖ స్పందన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైశ్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లనెవ్వరూ ప్రశ్నించరని అన్నారు.

## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు

ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం

మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు.

## నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

అధికారులత తీరుపై డిప్యూటి సిఎ పవన్ అసహనం

అమరావతి, అక్షరకలం ప్రతినిధి

తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో ఫ్లలె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.



# టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

### తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం

**న్యూయార్క్**

:ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.

# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

### ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

**మాస్కో**

పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఎ÷-గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక పతనం అంచున ఉన్న దుర్భల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది. ఇలాంటి కథనాలు ప్రచురించే ముందు నిజాలు తెలుసుకోవాలని సూచించింది.

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

### కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

### కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు

**అమరావతి :**

రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

### సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు

### డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు

### డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి

### శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి

డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,నవంబర్ 6(ఆర్‌ఎన్‌ఎ): సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం.

# ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

### మోడీ మంచి మిత్రుడు..వాణిజ్య చర్చలు సాగుతున్నాయి

### నా ఒత్తిడితో రష్యా నంచి చమరు కొనుగోళ్లు ఆపారు

### స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూఢిల్లీ,**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంచి మిత్రుడని చెప్పిన ట్రంప్.. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్నారు. త్వరలో భారత్-అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తాయని ట్రంప్ తెలిపారు. భారత్‌లో పర్యటనకు సిద్ధమవు తున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా హింట్ ఇచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీ పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లను భారీగా తగ్గించిందని



కూడా ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరు దేశాల వ్యాపార ఒప్పందాల నేపథ్యంలో తాను త్వరలో భారత్‌ను సందర్శిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ గొప్ప మిత్రుడని, మహానుభావుడని కీర్తించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు భారత్ దాదాపు ఆపేసిందని, ఇది తన ఒత్తిడికి ఫలితమని కూడా ట్రంప్ అన్నారు. ఇలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నేపథ్యంలో రెండు దేశాలు మార్చి నుంచి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం కోసం ఇప్పటికి ఐదు రౌండ్ల చర్చలు జరిపాయి. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. మేము దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ అన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా? అని ఓ విలేకరి ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'అలా కావొచ్చు. అవును' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే ప్రముఖ ఊబకాయం మందుల ధరల తగ్గింపు లక్ష్యంగా పలు ఫార్మా కంపెనీలతో ట్రంప్ కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం గురించి వైట్‌హౌస్‌లో విలేకరులకు వివరిస్తుండగా.. అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ పక్కన ఉన్న.. ఓ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగింది. పడిపోయిన వ్యక్తి నోవో నార్డిస్క్ ఎగ్జిక్యూటివ్ గోర్డాన్ ÷రైడ్లేగా తెలుస్తోంది. ఈ సంఘటనపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మాట్లాడుతూ.. ఆయన స్పృహ తప్పారని వెల్లడించారు. వైట్‌హౌస్ వైద్యబృందం వెంటనే స్పందించి ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

### దాడులతో మారుతున్న పరిస్థితులు

### డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం

### పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు

### వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత

**అమరావతి,**

ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా



విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా విశాఖ

### డ్రగ్స్‌తో పట్టుబడిన వైసిపి యువనేత కొండారెడ్డి

### అతడిపై ఎందుకు చ ర్యలు తీసుకోలేదన్న పట్టాభి

**విశాఖపట్నం,**

జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్, పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ÷ర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్మి వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జోరో వేస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ఎ÷-లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. క్లే బాటిల్స్‌ను ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !

**ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు.**

అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్ధాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని



ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

## ప్రమాద బాధితులతో సిఎంను కలుస్తా

## పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

**వికారాబాద్,**

బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మీర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ శ్రీలత ఉన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసిబి దాడులు

## ఆరోపణలు రావడంతో మూకుమ్మడిగా సోదాలు

**అమరావతి,**

ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

**హైదరాబాద్,**

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు తమ ఆందోళన క ఒనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడించింది. బకాయిలు చెల్లించకుండా బెదరింపులకు దిగడం సరికాదని, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంతగానో వేధిస్తున్నా భరిస్తూ వచ్చాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులతోనే తమ సమస్యలను చర్చిస్తామని అన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

**అమరావతి,**

ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# చట్నీ మీదపడిందని కోపం

**హైదరాబాద్,**

బట్టలపై చట్నీ పడిందనే చిన్న కారణంతో ఒక వ్యక్తిని నలుగురు యువకులు అతి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్ కల్యాణపురి నివాసి మురళీ కృష్ణ(45) సోమవారం నాడు పని మీద ఎల్బీనగర్ వెళ్లాడు. అనంతరం రాత్రి ఇంటికి వెళ్లేందుకు కారులో వెళ్లున్న వారిని లిఫ్ట్ అడిగాడు. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నారు. అయితే, మార్గం మధ్యలో వారికి ఆకలి వేయడంతో ఉప్పల్‌లోని ఓ టిఫిన్ సెంటర్ దగ్గర వారంతా టిఫిన్ చేయడానికి ఆగారు. అయితే, అక్కడ అనుకోకుండా మురళీ కృష్ణ ప్లేట్‌లోని చట్నీ ఒక యువకుడిపై పడింది. దీంతో ఆ యువకులు మురళీ కృష్ణతో గొడవకు దిగారు. బలవంతంగా అతడిని కారులోకి ఎక్కించుకుని సుమారు రెండు గంటలపాటు కారులోనే తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు. అంతేకాకుండా, నాచారం సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో అతడిని విచక్షణారహితంగా పొడిచారు. నిందితుల నుంచి తప్పించుకునేందుకు మురళీ కృష్ణ ప్రయత్నించి చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**శ్రీకాకుళం,**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

**విజయవాడ,**

కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**అమరావతి,**

ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ. 12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ. 1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు

**ఆదిలాబాద్,**

పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. ల్గ÷తుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## తిరిగి టీంలోకి రిషబ్ పంత్

### దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా



పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు. ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు.

**దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

## హారిస్ రౌఫ్ మూల్యాన్ని చెల్లించుకున్నాడు

సెప్టెంబర్ లో జరిగిన ఆసియా కప్ సమయంలో క్రికెట్ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు ఐసీసీ చర్యలు చేపట్టింది. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ లపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆసియా కప్ టోర్నమెంట్ సమయంలో 4 డీమెరిట్ పాయింట్లు రావడంతో హారిస్ రౌఫ్‌ను 2 వన్డే మ్యాచ్‌ల నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పాక్ పేసర్ రౌఫ్ కు భారత్ తో జరిగిన 2 వేర్వేరు ఘటనలకుగాను 30-30 శాతం జరిమానా విధించారు. దీనితో పాటు దక్షిణాఫ్రికాతో మంగళవారం ప్రారంభమైన వన్డే సిరీస్ లో 2 మ్యాచ్ ల నుండి హారిస్ రౌఫ్‌ను నిషేధించారు. నవంబర్ 6న జరిగే రెండో మ్యాచ్ లో కూడా అతను ఆడేందుకు అవకాశం లేదు. హారిస్ రౌఫ్ కు ఈ 2 ఘటనలకు గాను నాలుగు డీమెరిట్ పాయింట్లు వచ్చాయి. వీటిని ఐసీసీ నిబంధనల ప్రకారం 2 సస్పెన్షన్ పాయింట్లుగా మార్చింది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది ఐసీసీ. సూర్య సైతం క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించినట్లు భావించింది. భారత కెప్టెన్ పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావం తెలుపుతూ భారత సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రాపై కూడా ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఎందుకంటే పాక్‌తో జరిగిన ఫైనల్లో రౌఫ్ ను ఔట్ చేసిన తర్వాత అతను 'విమానం కూలిపోయింది' అని సైగ చేశాడు. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై 30 శాతం జరిమానా విధించింది. ఈ వార్తను మొదట సెప్టెంబర్ 26న పిటిఐ రిపోర్ట్ చేసింది. సెప్టెంబర్ 14న జరిగిన మ్యాచ్ లో విమానం కూలిపోవడాన్ని సూచించే అభ్యంతరకరమైన సంజ్ఞలు చేసినందుకు హారిస్ రౌఫ్ తప్పు చేసినట్లు ఐసీసీ తేల్చింది. రౌఫ్ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక చర్యను ఎగతాళి చేశాడు. ఈ ఘర్షణలో 6 భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనకు మద్దతు తెలిపాడు. సెప్టెంబర్ 28న బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, రౌఫ్ అదే సంజ్ఞను మరోసారి చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ కు కూడా ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను ఎలాంటి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించలేదు. ఫర్హాన్ భారత్ పై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ తో తుపాకీని కాల్చినట్లు సంజ్ఞ చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెప్టెంబర్ 14, 2025న 'సూర్యకుమార్ యాదవ్ (భారత్) ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని నిబంధన 2.21 ను ఉల్లంఘించాడు. ఇది క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించినది. సూర్య మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నాం. 2 డీమెరిట్ పాయింట్లు ఇస్తున్నామని' ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం 'సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని పేర్కొంది. 'హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించాం. ఫలితంగా అతనికి 2 డీమెరిట్



పాయింట్లు వచ్చాయని' ఐసీసీ పేర్కొంది. అర్షదీప్ విషయం సోషల్ మీడియా క్లిప్ నకు సంబంధించినది. అతను పాకిస్తాన్ అభిమానులను ఎగతాళి చేస్తూ కనిపించాడు. అయితే ఐసీసీ మ్యాచ్ రిఫరీకి ఇది అభ్యంతరకరంగా అనిపించలేదు. సెప్టెంబర్ 21న భారత్, పాకిస్తాన్ సూపర్ 4 మ్యాచ్ కు సంబంధించినది. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్ లో చేసిన చర్యలకు విధించిన ఆంక్షలపై ఐసీసీ ఇలా స్పందించింది. 'జస్ప్రీత్ బుమ్రా (భారత్) క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించిన నిబంధన 2.21 కింద మోపబడిన ఆరోపణను, ప్రతిపాదిత అధికారిక హెచ్చరికను అంగీకరించాడు. ఫలితంగా అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని తెలిపింది. మునుపటి విచారణ సమయంలో తనను తాను నిర్దోషిగా చెప్పుకున్న రౌఫ్, భారత ప్రేక్షకులకు మళ్లీ అభ్యంతరకరమైన సంజ్ఞలు చేస్తూ కనిపించాడు. 'ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ నిర్వహించిన విచారణ తర్వాత హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) మళ్లీ నిబంధన 2.21 ను ఉల్లంఘించాడని తేలింది. అతనికి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించగంతో పాటు 2 అదనపు డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' తెలిపింది.

## హర్మన్‌ప్రీత్ కు అరుదైన గౌరవం

వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్?కు అరుదైన గౌరవం దక్కనుంది. జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల భారత మహిళల జట్టుకు వన్డే వరల్డ్?కప్ అందించిన తొలి కెప్టెన్?గా హర్మన్ చరిత్రలోకెక్కింది. దీంతో ఆమె గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాపకులు అనూప్ శ్రీవాస్తవ తెలిపారు. టీమ్ఇండియా వరల్డ్?కప్ విజయానికి ఈ విగ్రహాన్ని అంకితం ఇవ్వనున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. 'భారత మహిళల క్రికెట్ జట్టుకు వరల్డ్?కప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహాన్ని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నాం. ఈ విగ్రహాన్ని మహిళల ప్రపంచకప్ విజయానికి అంకితం ఇస్తాం. ఆమె క్రికెట్?కు సేవలు అందించడమే కాదు, ఈ గెలుపుతో మహిళా సాధికారతకు తోడ్పడింది. మేం ప్రముఖ వ్యక్తులను మాత్రమే కాదు, హర్మన్?లా భవిష్యత్? తరానికి స్ఫూర్తినిచ్చే వాళ్ల విగ్రహాలు కూడా పెడతాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది' అని శ్రీవాస్తవ తెలిపారు. దీంతో జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న ఈ మ్యూజియంతో మార్చి



8, 2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు హర్మన్ మైనపు విగ్రహం ఆవిష్కరించనున్నారు. కాగా, ఈ మ్యూజియంలో ఇప్పటికే ఎంఎస్ ధోని, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల మైనపు విగ్రహాలు ఉన్నాయి. తాజా విగ్రహంతో, ప్రపంచ కప్ విజేతలు ధోనీ, హర్మన్? ఇద్దరు కెప్టెన్ల విగ్రహాలు ఉండనున్నాయి. వీటితోపాటు ఇదే మ్యూజియం కల్పనా చావ్లా, సైనా నెహ్వాల్, మదర్ థెరిసా, రాజమాత గాయత్రి దేవి, హాది రాణి వంటి మహిళా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక ఈ లిస్ట్?లో హర్మన్‌ప్రీత్ కౌర్ చేరనుంది. 2025 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత్ 52 పరుగుల తేడాతో నెగ్గి





ఛాంపియన్?గా నిలిచింది. 52ఏళ్ల వరల్డ్?కప్ హిస్టరీలో భారత్? ట్రోఫీని అందుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ వరల్డ్?కప్ టోర్నమెంట్?లో హర్మన్ తన కెప్టెన్సీ స్కిల్స్?తో ఆకట్టుకుంది. ప్రత్యర్థుల అంచనాలకు అందని వ్యూహాలతో దెబ్బ తీసింది. ఫైనల్?లో షెఫాలీ వర్మ బౌలింగ్ అందుకు నిదర్శనం. ఈ విషయాన్ని సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ కూడా మ్యాచ్ అనంతరం అంగీకరించింది. ఇలాంటి వ్యూహాలతో హర్మన్ తనదైన మార్క్ చూపించి భారత్?ను ఛాంపియన్?గా నిలపడంలో తనవంతు పాత్ర పోషించింది. ఇక భారత్?కు (పురుషుల, మహిళల) వన్డే వరల్డ్?కప్ అందించిన మూడో కెప్టెన్?గా హర్మన్ రికార్డు సాధించింది. ఇప్పటికే పురుషుల జట్టు రెండుసార్లు (1983 కపిల్ దేవ్, 2011 మహేంద్రసింగ్ ధోనీ) విజేతగా నిలవగా, తాజాగా మహిళల జట్టును హర్మన్ విజేతగా నిలిపింది.



## అభిషేక్, గిల్‌పై యువరాజ్ సింగ్ ఫైర్

అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్



కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు. అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు. యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ జట్టులో స్టార్ బ్యాటర్స్. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వారిపై ఉంది. సిరీస్‌లోని మొదటి మూడు టీ20లలో, అభిషేక్ శర్మ ఒక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ అంతగా రాణించలేదు. టీ20 సిరీస్ గెలవాలంటే భారత్ చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు కూడా ఇదే లక్ష్యం అవుతుంది. ఒక గురువుగా, యువరాజ్ సింగ్ కూడా తన శిష్యుడు సరదాగా గడపాలని కోరుకుంటాడు. కానీ అతను గతంలో ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిచినట్లుగానే, భారత జట్టు తరపున సిరీస్ విజయంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాడు.

## ట్రోఫీని టాటూ వేయించుకున్న హర్మన్

ఇండియా ఉమెన్స్ టీమ్ మొదటిసారి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడింది. నవంబర్ 2న నవీ ముంబై వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో.. దక్షిణాఫ్రికాను ఓడించి హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమిండియా విశ్వ విజేతగా నిలిచింది. దీంతో సర్వత్రా భారత్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే ఈ గెలుపును ఎప్పటికి గుర్తుంచుకునేలా.. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఓ నిర్ణయం తీసుకుంది. ప్రపంచకప్ ట్రోఫీని టాటూగా తన చేయిపై వేయించుకున్నవిషయాన్ని.. సోషల్ మీడియా వేదికగా తన ఫ్యాన్స్‌తో పంచుకుంది. వరల్డ్ కప్ ట్రోఫీతో పాటు గెలిచిన సంవత్సరం (2025), ఎన్ని పరుగుల తేడాతో (52 పరుగుల) గెలిచిందనే విషయాలు తెలియజేసేలా నెంబర్స్ టాటూలో ఉన్నాయి. నా చర్మంలో, నా మనసులో ఎప్పటికీ చెక్కు చెదరదు. ఫస్ట్ డే నుంచి నీ కోసం వేచి చూస్తున్నాను. ఇక ఇప్పుడు ప్రతి రోజు లేవగానే మార్నింగ్ నిన్ను చూస్తూ ఉంటానంటూ.. టాటూను పంచుకుంటూ హర్మన్ క్యాప్షన్ పెట్టింది. ప్రస్తుతం ఈ కెప్టెన్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మెగాటోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గా, ఇటు కెప్టెన్‌గా అద్భుతంగా రాణించింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో కీలకమైన సమయంలో ప్రత్యర్థి జట్టును ఆశ్చర్యానికి గురిచేస్తూ.. ఓపెనర్ షెఫాలీ వర్మకు బంతిని ఇచ్చింది. హర్మన్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్‌కు బాగా కలిసి వచ్చింది. ఇక కెప్టెన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. షెఫాలీ వర్మ కూడా వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి మ్యాచ్‌లో భారత్ పుంజుకునేలా చేసింది. హర్మన్ ఈ టోర్నీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 32.50 సగటు 89.4 స్ట్రైక్‌రేట్‌తో 260 పరుగులు చేసింది.

## డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ దిగ్గజం డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అత్యున్నత పురస్కారమైన నైట్‌హుడ్(సర్) హోదా లభించింది. ఇంగ్లండ్ కింగ్ చార్లెస్ 3 చేతుల మీదుగా మంగళవారం డేవిడ్ బెకమ్ ఈ అరుదైన గౌరవాన్ని స్వీకరించారు. విండర్స్ క్యాజిల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కింగ్ చార్లెస్-3 కత్తి అంచుతో డేవిడ్ బెకమ్ భుజాలను టచ్ చేశారు. దాంతో బెకమ్ మోకాళ్లపై కూర్చొని ఈ గౌరవాన్ని అందుకున్నారు. బెకమ్ గోల్ చేసిన అనంతరం ఇలానే మోకాళ్లపై కూర్చొని సంబరాలు చేసుకునేవారు. అదే సెలెబ్రేషన్‌ను రిపీట్ చేశారు. ఈ అరుదైన గౌరవంతో ఇక నుంచి డేవిడ్ బెకమ్‌ను సర్ బెకమ్ అని పిలుస్తారు. ఇంగ్లండ్ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడంపై బెకమ్ సంతోషం వ్యక్తం చేశారు. 'నిస్సందేహంగా ఇది నాకు అత్యంత గర్వకారణమైన క్షణం. నా కెరీర్‌లో నేను ఆశించిన ఫలితాన్ని అందుకున్నాను. అందుకు నేను అదృష్టంతుడిని. అయితే నైట్ హుడ్ వంటి గౌరవాన్ని అందుకుంటానని నేను కలలో కూడా అనుకోలేదు. ఈ గౌరవం దక్కడం నిజంగా అద్భుతమే.' అని బెకమ్ ఉప్పొంగిపోయారు. 50 ఏళ్ల బెకమ్ ఫుట్‌బాల్‌లో దేశం తరపున రాణించడంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలతో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ విశిష్ట పురస్కారం దక్కింది. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితితో కలిసి యూఎన్ఎస్ చిల్డ్రన్స్ ఫండ్ కోసం పనిచేస్తున్నారు. ముఖ్యంగా మలేరియా నిర్మూలనకు కృషి చేశారు. 2012లో లండర్ ఒలింపిక్స్ నిర్వహణ హక్కులను దక్కించుకోవడంలోనూ బెకమ్ కీలక పాత్ర పోషించారు. మూడు వేర్వేరు ప్రపంచకప్‌ల్లో గోల్ చేసిన ఏకైక ఇంగ్లీష్ సాకర్ ఆటగాడిగా బెకమ్ రికార్డ్ సాధించాడు. 1999లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు సాధించిన ప్రిమియర్ లీగ్, ఎఫ్ఏ కప్, ఛాంపియన్స్ లీగ్ విజయాల్లో బెకమ్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ టీమ్ తరపున 115 మ్యాచ్‌లు ఆడిన బెకమ్.. 59 మ్యాచ్‌లకు సారథ్యం వహించాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ ఆల్‌టైమ్ లిస్ట్‌లో బెకమ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# మార్కెట్ యార్డులో అస్సాం అధికారుల బృందం పర్యటన.



వలిగొండ నవంబర్ 07 అక్షరకలం

:మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సంక్షేమ పథకాల అమలులో,ధాన్యం కొనుగోళ్లపై అస్సాం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉదయ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో అధికారుల బృందం పర్యటించారు.అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్థానిక వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లను పరిశీలించడంతో పాటు ధాన్యం ఆరబెట్టే యంత్రంలో ధాన్యం ఆరబెడుతున్న ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు.అనంతరం వ్యవసాయశాఖలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను స్థానిక వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ వినోద్ కుమార్,జిల్లా సివిల్ సప్లైయ్ అధికారి హరికృష్ణ,డీఎస్ఓ రోజారాణి,ఏడీఏ భువనగిరి వెంకటేశ్వర్లు,మండల వ్యవసాయశాఖ అధికారి అంజనీదేవి,బాలమణి,శృతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ వజ్రోత్సవ వేడుకలు






అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07:

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్) 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్య గౌడ్ లు మాట్లాడుతూ, టిడబ్ల్యూజేఎఫ్ అక్టోబర్ 28, 1958లో ఏర్పాటై, దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని, 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. శ్రీలంక, నేపాల్, భూటాన్ రాష్ట్రాలలోని సంఘాలతో సైతం సంబంధాలను కొనసాగిస్తుందన్నారు. అనేక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు, జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అనేకం అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడతలో ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు సింగరేణి క్వార్టర్లను కేటాయించాలని, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, వారు సైతం సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సైతం వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని సైతం కోరామని తెలిపారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని మందమర్రి పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మడ్డి హర్షిత్, డాక్టర్ హరివీణ లు హాజరై, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శానగొండ శ్రీనాథ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు సంధినేని నరసయ్య, వీరస్వామి, జాగిరి రాజేష్, ప్రవీణ్, కోడెం రవి లు పాల్గొన్నారు.

# 22 మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్

నాంపల్లి అక్షర కలం

నాంపల్లి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో నాంపల్లి మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి పూల వెంకటయ్య గారి ఆధ్వర్యంలో సి ఎం ఆర్ ఎఫ్ 22 మంది లబ్ధిదారులకు 7.95.500,( ఏడు లక్షల 95 వేల 500 రూపాయలు) అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాంపల్లి టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య గౌడ్ మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి దోటి పరమేష్ సోషల్ మీడియా కన్వీనర్ చత్రపతి (యాదయ్య) గాదెపాక నాగరాజు కోరే శివ అనేపాక కిరణ్ జంపాల సైదులు బేగరీ గిరి మహిళా నాయకురాలు బిరుదోజు యాదమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది



# భీమలింగాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి..

## భీమలింగం వద్ద శివలింగం వరకు వెళ్లేందుకు నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి...

## సిపిఎం డిమాండ్..

వలిగొండ నవంబర్ 07 అక్షరకలం:



మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల భీమలింగంను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం వెంటనే తగిన నిధులు కేటాయించి, భీమలింగం బ్రిడ్జిపై ఐ లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేపట్టి శివలింగం వరకు వెళ్లేందుకు నూతన బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం శివలింగం వరకు వెళ్లేందుకు గ్రామస్తులు చందాలు వేసుకొని ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవన కార్యక్రమం పేరుతో సంగెం గ్రామానికి వచ్చి సంవత్సరం గడుస్తున్నదని,నేటి వరకు భీమలింగం వద్ద ఎలాంటి పనులు చేపట్ట లేకపోయారని అన్నారు.భీమలింగానికి హై లెవెల్ బ్రిడ్జిని మంజూరు చేశామని ప్రకటన తప్ప ఎలాంటి కార్యచరణ ప్రకటించలేకపోయారని,ఇటీవల జరిగిన కార్తీక పౌర్ణమి ఉత్సవాల పేరుతో గ్రామస్తులు చెందాలను సేకరించి శివలింగానికి వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకున్నారన్నారు.నిత్యం అనేకమంది ప్రజలు భీమలింగం మరియు శివలింగాలను చూడడానికి రాకపోకలు కొనసాగిస్తున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి భీమలింగం ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని,డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య,నాయకులు దొడ్డి బిక్షపతి,వేముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# పేట కలెక్టరేట్ లో "వందేమాతరం" సామూహిక గీతాలాపన.

## పవిత్ర గీతం వందే మాతరం.

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి నవంబర్, 07:

వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ గీతాన్ని మొదటిసారి ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ%శీ% పిలుపుమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను, డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం గొప్పదనాన్ని మరోసారి నేటితరానికి కూడా తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. వందేమాతర గీతం విశిష్టతను అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో శక్తిని నింపిందని అన్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ కోట్లాది మందిని ఏకతాటిపైకి తీసుకొచ్చిందన్నారు. నాటి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసేలా ఏడాది పాటు ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్లు చెప్పారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, ఏవో శ్రీధర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

అక్షర కలం, మందమర్రి నవంబర్ 07:

సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ గా, పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గా సేవలందించి, బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళ్తున్న ఎస్ శ్యాంసుందర్ ను పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం, పాఠశాల



ఉపాధ్యాయులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాం సుందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం మాట్లాడుతూ, ప్రతి ఒక అధికారి ఉన్న స్థలం నుండి వేరొక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గా శ్యాంసుందర్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోస్గి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్

అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 07

నారాయణ పేట జిల్లా కోస్గి సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు, బాలుర వసతి గృహాలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్( హైదరాబాద్) ఎస్. సుబ్బ లక్ష్మి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోస్గి బాలికల వసతి గృహంలో వంటగదిని, నిత్యాసర సరకులను, మరుగు దొడ్లు,స్నానపు గదులను పరిశీలించారు.





విద్యార్థులకు వండిన అల్పాహారాన్ని పరిశీలించారు. అనంతరం వసతి గృహ విద్యార్థినులతో కలిసి అల్పాహారం తిన్నారు. తర్వాత గుండుమల్ లోని బాలుర వసతి గృహాన్ని కూడా ఆమె సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం ఆమె నారాయణ పేట కలెక్టరేట్ లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ లక్ష్మి మాట్లాడుతూ.. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి విద్యార్థుల బ్యాంక్ ఖాతాల సీడింగ్‌ను సంబంధిత కళాశాలలకు %ఎఔా%లను వినియోగించడం ద్వారా, బ్యాంకు ఖాతాల సీడింగ్ మరియు ఆధార్ సీడింగ్‌లను త్వరగా మరియు ఖచ్చితంగా చేయడానికి ఫాలో అప్ చేయాలని నారాయణపేట జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ ను ఆదేశించారు. అలాగే ప్రీమెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం హాస్టళ్లకు మ్యాప్ చేసిన ప్రీమెట్రిక్ విద్యార్థుల లక్ష్యాన్ని సంబంధిత పాఠశాలలకు హెచ్ బండ్లు ఓ లను నియమించడం ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఈపాస్ లాగిన్‌లో విద్యార్థుల పునరుద్ధరణకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్గి బాలికల హాస్టల్‌లో టాయిలెట్ల మరమ్మతులు మరియు విద్యుత్ వైరింగ్‌కు సంబంధించిన చిన్న పనులకు సంబంధించిన మరమ్మతు పనులను చేపట్టాలని అబ్దుల్ ఖలీల్ కు తెలిపారు. నారాయణ పేట జిల్లా ఆవిర్భావం తర్వాత నారాయణపేటలో ఎస్సీ,ఎస్టీ కళాశాల వసతి గృహం లేనందున కళాశాల హాస్టళ్లకు ప్రతిపాదనలు పంపించాలని ఖలీల్ కు సూచించారు. కళాశాల విద్యార్థుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, విద్యుత్, టాయిలెట్లు మరియు ఇతర పనులతో సహా అన్ని హాస్టళ్ల మరమ్మతులకు సంబంధించిన పూర్తి అంచనాలను విడిగా అందిస్తే తద్వారా పనులు చేపట్టడానికి, కలెక్టర్‌కు పరిపాలనా అనుమతులు అందేలా చూసుకోవడానికి 2005– 26 గాను అవసరమైన అంశాలను గుర్తించడం ద్వారా వస్తువుల కోసం డీ పీ సీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వసతి గృహ వార్డెన్లు ం, సిబ్బంది పాల్గొన్నారు.

# భాగస్వామ్యాలను నమోదు చేయకపోయాం

## ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్

భాగస్వామ్యాలను నమోదు చేయకపోవడంతోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ అన్నాడు. ఒకటి, రెండు భాగస్వామ్యాలు నమోదై ఉంటే ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 48 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలో నిలిచింది.ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మిచెల్ మార్ష్.. 167 పరుగుల లక్ష్యం ఛేదించాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు దిగేటప్పుడు 167 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా ఛేదిస్తామని అనుకున్నా. కానీ పిచ్ బ్యాటింగ్‌కు అంత అనుకూలంగా లేదు. సవాళ్లు ఎదురయ్యాయి. కానీ ఇది ఛేదించాల్సిన లక్ష్యమే. ఇలాంటి కండిషన్స్‌లో ఒకటి, రెండు భాగస్వామ్యాలు అవసరం. కానీ మేం వాటిని నమోదు చేయలేకపోయాం. భారత్ మాత్రం అద్భుతంగా ఆడింది.ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల్లో వారికి తిరుగు లేదు. వారిది వరల్డ్ క్లాస్ టీమ్. ఏ మ్యాచ్‌లోనైనా పూర్తి శక్తివంతమైన జట్టుతో ఆడాలని ఎవరైనా అనుకుంటారు. కానీ మా ఆటగాళ్లకు ఒక పెద్ద సిరీస్(యాషెస్) ఉంది. దాంతో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాం. ఇలాంటి హై ఇంటెన్స్ ఉన్న మ్యాచ్‌ల్లో అవకాశం ఇస్తే వారికి ఉపయోగపడుతుందనేది నా అభిప్రాయం.'అని మిచెల్ మార్ష్ చెప్పుకొచ్చాడు.

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం






## అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా

### వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.








# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

## రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

### బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు

### ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం

### కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినయోగం

### కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే విజయం

### టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు తమ బ్యాటర్లు, బౌలర్లు రాణించారని కొనియాడాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో 168 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కాపాడుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్లతో పాటు బౌలర్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో పాటు బ్యాటర్లందరికీ అభినందనలు. పవర్ ప్లేలో చాలా తెలివిగా ఆడారు. ఈ పిచ్ 200ం స్కోర్ చేయడానికి అనువైన వికెట్ కాదని వారు త్వరగా గ్రహించారు. బ్యాటింగ్‌లో ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించారు. బ్యాటింగ్‌లో సమష్టిగా రాణించడంతోనే పోరాడే లక్ష్యాన్ని నమోదు చేశాం. టీమ్‌మేనేజ్‌మెంట్ నుంచి స్పష్టమైన సందేశాలు వచ్చాయి. నేను, గౌతీ భాయ్ ఒకేలా ఆలోచిస్తున్నాం. బౌలర్లు చాలా వేగంగా ఈ పరిస్థితులకు అలవాటు పడ్డారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో కాస్త మంచు కురిసినా అద్భుతంగా బౌలింగ్ చేశారు. జట్టులో బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం కలిసొచ్చే అంశం. పిచ్ కండిషన్స్ బట్టి ఏ బౌలర్‌తో ఎన్ని ఓవర్లు వేయాలనేది నిర్ణయిస్తాం. కొన్ని మ్యాచ్‌ల్లో వాషింగ్టన్ సుందర్ 4 ఓవర్లు బౌలింగ్ చేయవచ్చు. మరికొన్ని మ్యాచ్‌ల్లో 2-3 ఓవర్లకే పరిమితం కావచ్చు. శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్ కూడా తక్కువ ఓవర్లు వేయవచ్చు. కండిషన్స్ బట్టే బౌలింగ్ ఆప్షన్స్‌ను ఉపయోగించుకుంటాం. జట్టు అవసరం తగ్గట్లూ రాణించేందుకు ప్రతీ ఒక్కరు సిద్దంగా ఉన్నారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

# రాష్ట్రంలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు

### ముందుకు వచ్చిన వివిధ సంస్థలు

### రూ.5,942 కోట్లతో నెల్లూరు జిల్లాలో సౌరయూనిట్

### పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఆమోదం

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

ఎపి ముఖచిత్రం మారబోతోంది. వవిధ సంస్థలు పెద్ద ఎత్తు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. సిఐఐ సదస్సుకు ముందే పలు సంస్థలు ఎపిలో పెట్టుబడులకు ఆమోదం తెలిపాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 85,870 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం 12వ ఎస్ఐపీబీ సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతామని తెలిపారు. మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు ఇలా ఉన్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ రూ.202 కోట్లు పెట్టే పెట్టుబడులతో 436 మందికి ఉద్యోగాలు దక్కుతాయని అంచనా వేస్తున్నారు. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లు, ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,081 కోట్లు, క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ –రూ.1,154 కోట్లు, ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్ఎల్పీ – రూ.550 కోట్లు, ఇండిచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్ – రూ.22,976 కోట్లు, ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ – రూ.150 కోట్లు, మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ – రూ.110 కోట్లు, క్వార్క్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.115 కోట్లు, రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.2,172 కోట్లు, విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.2,200 కోట్లు, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.119 కోట్లు, సీల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ – రూ.1728 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడ్డాయి. అలాగే నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ – రూ.7,972 కోట్లు, మైరా బే వ్యూ రిసార్ట్స్ – రూ.157 కోట్లు, విశ్వనాథ్ స్పోర్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.51 కోట్లు, సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.1247 కోట్లు, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ – రూ.8570 కోట్లు, వాల్టన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1682 కోట్లు, ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ – రూ.44,000 కోట్లు, వాసంగ్ ఎంటర్ ప్రైజెస్ – రూ.898 కోట్లు, బిర్లా లిమిటెడ్ – రూ.240 కోట్లు, సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – రూ.1,090 కోట్లు, భారత్ డైనమిక్స్ – రూ.489 కోట్లు, శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.12 కోట్లు పెట్టుబడులకు అంగీకరించాయి. మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏపీలో రూ.5,942 కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సౌర యూనిట్‌ను ప్రారంభించబోతున్నట్లు మంత్రి నారాలోకేశ్ తెలిపారు.

# చెన్న-విజయవాడ వందేభారత్ పొడిగింపు

### నరసాపురం వరకు పొడిగించిన రైల్వేశాఖ

**విజయవాడ, అక్షరకలం ప్రతినిధి**

:ఏపీ వాసులకు గుడ్‌న్యూస్.. త్వరలోనే నరసాపురం రైల్వే స్టేషన్‌కు వందే భారత్ రైలు రానుంది. చెన్నై సెంట్రల్ – విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ సర్వీసు ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరే వందేభారత్ రైలే.. రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10 చేరుకుంటుంది. అయితే పొడిగించిన సర్వీసు11.45 గంటలకే విజయవాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 11.50 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 12.25 గంటలకు గుడివాడ, మధ్యాహ్నం 1.30 గంటలకు భీమవరం , మధ్యాహ్నం 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. ఇక నరసాపురం నుంచి మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.20 గంటలకు భీమవరం, మధ్యాహ్నం 4.10 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. విజయవాడ నుంచి 4.55 గంటలకు బయల్దేరి తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా రాత్రి 11.45 గంటలక చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు చేరుకుంటుంది.

# కర్నూలు బస్సు దగ్ధం కేసు

### ఓనర్ వేమూరి వినోద్ అరెస్ట్

**కర్నూలు,**

తెలుగు రాష్టాల్లో్ర పెను ప్రకంపనలు సృష్టించిన వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో 19 మంది మృతికి కారణమైన ఈ ఘోర ప్రమాదానికి సంబంధించి వి.కావేరీ ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో బస్సు డ్రైవర్ మిర్యాల లక్ష్మయ్యను ఎ1 నిందితుడిగా ఇప్పటికే అరెస్టు చేయగా, ట్రావెల్స్ యజమాని వినోద్ కుమార్‌ను ఎ2 నిందితుడిగా పోలీసులు చేర్చారు. ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు జిల్లాలోని ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రావెల్స్ ఓనర్ వినోద్ కుమార్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు శుక్రవారం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు వినోద్ కుమార్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఈ బస్సు కర్నూలు జిల్లా, ఉలిందకొండ మండలం చిన్నటేకూరు క్రాస్ రోడ్డు వద్ద ఒక బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 19 మంది సజీవ దహనమయ్యారు. పోలీసుల ఈఎఫ్‌ఐ కాపీ ప్రకారం డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్పష్టం చేశారు. డ్రైవర్‌తో పాటు ఓనర్‌పై ఉలిందకొండ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.------------

# భరత జాతి బానిసత్వ విముక్తి కోసం జన జాగృతి చేసిన గీతం వందేమాతరం

## కార్మెల్ పాఠశాలలో వందేమాతరం గీతాలాపన



మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 07 అక్షర కలం ప్రతినిధి:-

మహాకవి బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గీతాన్ని 1875 సంవత్సరంలో రచించడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలోని స్థానిక కార్మిల్ పాఠశాల లో వందేమాతర గీతాన్ని శుక్రవారం ఆలపించడం జరిగింది. వందేమాతర గీతం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ 40 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శించి, విద్యార్థినీ విద్యార్థుల చేత 150 సంవత్సరాల ఆకారంలో విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఆల్ఫీ, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ గేయం 'వందేమాతరం గేయానికి' 150 సంవత్సరాలు

### రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07:



భరత జాతి బానిసత్వ విముక్తి కోసం జన జాగృతి చేసిన గీతం వందేమాతరం గేయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై, అధికారులు, సిబ్బందితో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, దేశంలో భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో, జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం, మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని తెలిపారు. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు. మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ, మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు, దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఔట్సోర్స్ ఉద్యోగులు అంటే లెక్కేలేద..?

దాసరి సందీప్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

– ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బిఎస్పి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

చెన్నూర్ నవంబర్ 07 అక్షర కలం ప్రతినిధి:-



చెన్నూరు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న దాసరి సందీప్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనియెడలోఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ శుక్రవారం మాట్లాడుతూ.. చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ కు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంటే లెక్కేలేదని, నా రూటే సపరేటు అంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రమైన చెన్నూర్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్న మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి దాసరి సందీప్ ని వీధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.

## దుబ్బ రూప పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

అక్షరకలం నల్గొండ టౌన్



మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం ఉదయం హైదరాబాదులోనూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందగా సాయంత్రం నల్గొండలోని దేవరకొండ రోడ్ లో ఆమె స్వగృహానికి పార్థివ దేహాన్ని తీసుకువచ్చారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య తదితరులు దుబ్బ రూప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మాణిక్యారంలో "దారావత్ అనసూర్యకు" నివాళ్లు ఆర్పిస్తున్న సీపీఐ(ఎం) నేతలు

ప్రజా పోరాటాలలో అనసూర్య కుటుంబం కీలక పాత్ర

పోరాట ఫలితమే పోడు సాగు – సీపీఐ(ఎం)

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి : ప్రజాపోరాటాలలో దారావత్ అనసూర్య కుటుంబం కీలక పాత్ర పోషిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు అన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం(గుడితండా)లో సీపీఐ(ఎం) శాఖ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు ధరావత్ వశ్యానాయక్ సతీమణి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మఅతి చెందారు. ఆమె సంస్మరణ సభ వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ మాణిక్యరం ప్రాంతంలో సీపీఐ(ఎం) నిర్వహించే అనేక ఉద్యమ పోరాటం దారావత్ వశ్య నాయక్, అతని సతీమణి అనసూర్యలు ముందుండేవారన్నారు. భర్త వశ్యానాయక్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి పని చేయుటలో అనసూర్య సంపూర్ణ సహాకారం అందిస్తూ ప్రోత్సహించేవారన్నారు. అనసూర్య మఅతి కుటుంబానికే కాక సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు. మాణిక్యారం, చీమలపాడు ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర పేదలు పోడు భూమి పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పేదల పోడు రక్షించటానికి జ్కెలు, పోలీసు కేసులు పారెస్టు నిర్భాంధాలు లెక్కచేయకుండా సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగా నేడు పోడు సాగు జరుగుతుందన్నారు. రైతాంగ, గిరిజన, మహిళ, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం నిర్వహించేది ఎర్రజెండామాత్రమే అనిఅన్నారు. ఎర్రజెండా సిద్ధాంతాన్ని నమ్మిన అనసూర్య ఆశయ సాధన కోసం కఅషి చేయాలన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాబోయే కాలంలో చేపట్టబోయే కార్యక్రమాల్లో ప్రజలందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. అంతకు ముందు అనసూర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు కొండబోయిన ఉమావతి, కరపటి సీతారాములు. కల్తీ రామచంద్రయ్య, పోతర్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, చల్ల మల్లమ్మ, పాయం వరలక్ష్మి, సాగబోయి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ లు కరపటి సీతమ్మ, ధారావత్ కిషన్,భూక్య సైదా, భూక్య రంగారావు, డీసీసీబీ డ్కెరెక్టర్ దారావత్ బద్దులాల్, కొత్తూరి రామారావు, బిఆర్ఎస్ యువజన నాయకులు ధారావత్ వికాస, అనసూర్య భర్త దారావత్ వశ్యా నాయక్ కుమార్తె శ్రావణి, అల్లుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 07 అక్షర కలం ప్రతినిధి:-

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వివాహిత మృతి, ఆమె మరణానికి గల కారణాలను దర్యాప్తు చేయాలని కోరుతూ మృతురాలి అన్న మందమర్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతురాలు రాచర్ల పద్మ అలియాస్ గుడికందుల పద్మ భర్త రాజు, వయసు 35 సం, నివాసం సాయిపేట గ్రామం (ధర్మసాగర్ మండలం, హనుమకొండ జిల్లా) రాచర్ల సదానందం మృతురాలి అన్న నివాసం అంగడి బజార్, మందమర్రి. పోలీసులు తెలిపిన వివరాలు మృతురాలైన రాచర్ల పద్మకు 2018 నవంబర్ నెలలో సాయిపేట గ్రామానికి చెందిన గుడికందుల రాజుతో వివాహం జరిగింది. వీరికి ఐదేళ్ల బాబు, పెళ్లయిన తర్వాత వీరు మందమర్రిలోని అంగడి బజార్లో ఉన్న అత్త ఇంటి వద్దనే కాపురం ఉన్నారు. దాదాపు 5 నెలల క్రితం భర్త రాజు భార్యా, కుమారుడితో కలిసి వారి సొంత గ్రామమైన సాయిపేటకు వెళ్లారు. తేదీ 01.11. 2025 రోజున గుడికందుల రాజు తన భార్య పద్మను, కొడుకును మందమర్రిలోని ఆమె పుట్టింటికి తీసుకువచ్చారు. పద్మ ఆరోగ్యం బాగోలేదని, అక్కడ చూసుకోవడానికి ఎవరూ లేరని చెప్పి, ఇక్కడ ఉంచుకుని వైద్యం చేయించాలని చెప్పి రాజు తిరిగి వెళ్లిపోయారు. పద్మకు తీవ్రమైన జ్వరం రావడంతో గురువారం రాత్రి 7 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె రాత్రి 10 గంటలకు మృతి చెందారు. తన చెల్లెలు పద్మ మరణించడానికి గల కారణాలపై దర్యాప్తు చేయాలని కోరుతూ మృతురాలి అన్న రాచర్ల సదానందం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం మందమర్రి తహశీల్దార్ చే శవ పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం అయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17 శాతం తేమతో, తాలు, తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయెందుకు అవకాశం ఉంటుందని, అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ఇదే మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలు, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత విధించవద్దని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.

## భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గీతం, వందేమాతరం గీతం

మందమర్రి నవంబర్ 07 అక్షర కలం ప్రతినిధి:- యావత్ భారతాన్ని ఒక్కటి చేసి భారతీయులందరినీ కూడా ఒక్కతాటిపై నడిపించి స్వాతంత్ర్య కాంక్షను రగిలించినటువంటి వందేమాతరం జాతీయ గీతానికి నేటికీ 150 ఏళ్లు నిండింది. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ లో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గీతం ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరానికి 150 వసంతాలు. నవంబర్ 7-1875 న బంకిం చంద్ర చటర్జీ గేయాన్ని స్వరపరిచి దేశానికి అందించారని, జనవరి 24-1950లో జాతీయ హెూదా ను కల్పించినారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. వినీత్, జూనియర్ అసిస్టెంట్లు బి. ప్రదీప్ కుమార్, వినయ్ శామ్యూల్, ఎలక్ట్రిషన్ ఎం. కుమారస్వామి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, తదితర మున్సిపల్ సిబ్బంది, ఆయుర్వేద వైద్య సిబ్బంది, సహా హాజరై సామూహిక వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్నారు.

## వందేమాతర గీతాలాపన.

– పీస్ ఏంజిల్ హై స్కూల్ మరికల్.

– పాఠశాల కి రెస్పాండెంట్, తిరుపతయ్య, మల్లేష్.

అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 07.





నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్ హై స్కూల్ యందు వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులచే వందేమాతర గీత అలపన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు 150 ఆకారం కనిపించే విధంగా కూర్చుని వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతయ్య, మల్లేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ పై పీడీ యాక్ట్: సత్తుపల్లి రూరల్ సిఐ

అక్షర కలం/ సత్తుపల్లి:



మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతున్న మూడు గణేష్ (29)పై పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నామవరం గ్రామం, చింతలపూడి మండలం ఏలూరు చెందిన మూడు గణేష్ పై ఆంధ్రప్రదేశ్ లో 13 కేసులు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి, కల్లూరు పోలీస్ స్టేషన్లలో 5 చైన్ స్నాచింగ్ చోరీలకు కేసులో నిందతుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు.కరడు గట్టిన ఈ నిందుతుడు ఖమ్మం కు వచ్చి తమకు అనుకూలమైన ప్రాంతంలో రెక్కీ చేస్తారని, చోరీలు చేసిన తర్వాత ఈజీగా పారిపోయే రూట్లను వీళ్లు ఎంచుకుంటారని అన్నారు. ముఖ్యంగా ఇళ్లలో లేదా రోడ్లపై ఒంటరి మహిళలు మరియు వృద్ధులను లక్ష్యంగా చేసుకునిమంగళసూత్రాన్ని తెంపుకొని పారిపోతుంటారని వివరించారు. తద్వారా, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఏసీపీ రఘు పర్యవేక్షణ లో పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు తెలిపారు.

# నిండుకుండల నాగార్జునసాగర్ జలాశయం..

## ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల...

## జలాశయం నీటిమట్టం 590 అడుగులు...

**అక్షర కలం నాగార్జునసాగర్**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రానికి ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ ప్రాజెక్ట్ కు ఇన్ ఫ్లో 67,674,వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 2 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 16,200,క్యూసెక్కుల నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో 312.0450,నీటిమట్టం ఉంది,సాగర్ కుడి కాల్వ ద్వారా 10,000,క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 5,367,క్యూసెక్కులు జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 34,307.క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ,ద్వారా 1,800 క్యూసెక్కులు, ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో 67,674,వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,జలాశయం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండడంతో ఎగువ నుంచి జలాశయానికి వస్తున్న మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నెలలో అతి భారీ వర్షాలు కురవడంతో జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతుంది, తెలుగు రాష్ట్రలలో ఈనెలలో తుఫాను ఉండడంతో ఈనెల చివరి వరకు వరద నీరు కొనసాగే అవకాశం ఉంది.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07:**

యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరం అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వ శిక్షణ పూర్తి చేసుకున్న అడ్వకేట్ రాజలింగు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07:**

జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన అడ్వకేట్ రాజలింగు మోతె కేసుల పరిష్కారంలో మధ్యవర్తిగా వ్యవహరించేందుకు అవసరమైన 40 గంటల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని మీడియేషన్ అండ్ కాన్సిలియేషన్ ప్రాజెక్టు కమిటీ (ఎంసిపిసి), సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం నిర్మల్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 2 తేదీ నుండి 6వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. శిక్షణ పూర్తయిన అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో నిర్మల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యురాలు, కార్యదర్శి గువ్వల రాధిక సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాజలింగు మోతే మాట్లాడుతూ, శిక్షణలో మధ్యవర్తిత్వ పద్ధతులు, వివాద పరిష్కార నైపుణ్యాలు, చట్టపరమైన అవగాహన, ఇరు వర్గాల మధ్య సఖ్యత ఏర్పరచే విధానాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అడ్వకేట్ తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కోర్టు కేసులను వేగవంతంగా, సఖ్యపూర్వకంగా పరిష్కరించవచ్చని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 07:**

సింగరేణి ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతరం గీతం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరై, ఏరియా ఉన్నత అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులతో కలిసి సామూహిక వందేమాతరం గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూ శంకరయ్య మాట్లాడుతూ, యావత్ భారతదేశాన్ని ఏకం చేసి, భారతీయులందరినీ ఏకతాటిపై నడిపించి, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన గీతం వందేమాతర గీతం అని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని రగిలించి, ఉద్యమానికి మరో బలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరం గీతం నేటికీ 150 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. బంకించంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875న వందేమాతరం గేయాన్ని స్వరపరిచి, దేశానికి అందించారన్నారు. జనవరి 24, 1950లో దీనికి జాతీయ హెూదా కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ డిజిఎం ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, డివై మేనేజర్ ఐటి రవి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, జిఎం కార్యాలయ ఉన్నత అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన వందేమాతరం గీతం





**అక్షర కలం, మందమర్రి నవంబర్ 07:**

యావత్ భారతదేశాన్ని ఏకం చేసి, భారతీయులందరినీ ఏకతాటిపై నడిపించి, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన గీతం వందేమాతర గీతం అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం, మండల ఎంపీడీవో కార్యాలయంలో వేరువేరుగా సామూహిక వందేమాతరం గీతం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని రగిలించి, ఉద్యమానికి మరో బలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరం గీతం నేటికీ 150 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. బంకించంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875న వందేమాతరం గేయాన్ని స్వరపరిచి, దేశానికి అందించారన్నారు. జనవరి 24, 1950లో దీనికి జాతీయ హెూదా కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ వినీత్, జూనియర్ అసిస్టెంట్లు బి ప్రదీప్ కుమార్, వినయ్ శామ్యూల్, ఎలక్ట్రిషన్ ఎం కుమారస్వామి, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ఆయుర్వేద వైద్య సిబ్బంది, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట టీఎన్జీవో భవన నిర్మాణానికి విరాళాల సేకరణ

## 10వేలు విరాళంగా అందించిన గడియారం శ్రీహరి





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07:**

జిల్లాలోని లక్షెట్టిపేట లో టిఎన్జీవో యూనిట్ నూతన భవన నిర్మాణం కొరకు విరాళాలు సేకరణ ప్రారంభించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో టీఎన్జీవో భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఎన్జీవో నేతలు టిఎన్జీవో లక్షెట్టిపేట సభ్యులకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి 10 వేల రూపాయలను తమ వంతు విరాళంగా అందించారు. అదేవిధంగా లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ ఒక నెల వేతనాన్ని, కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ 5 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. వీరితోపాటు టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు నరేందర్ లు ఒక్కొక్కరు 10వేలు రూపాయలను విరాళంగా అందించారు. మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, దండేపల్లి మండల పంచాయతీ అధికారి ప్రసాద్ 5 వేల రూపాయలను నూతన భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లాలోని టీఎన్జీవో యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులందరూ టీఎన్జీవో నూతన భవన నిర్మాణం కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా కమిటీకి లక్షెట్టిపేట యూనిట్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వందేమాతర గేయం స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి నిదర్శనం

**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం,**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో రామన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో



వందేమాతరం గీతా ఆలాపన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు బక్రీం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయానికి నేటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శుక్రవారం రోజున జాతీయ రామన్నపేట స్థానికులతో కలిసి ఆలపించారు. భారత స్వాతంత్రోద్యమంలో వందేమాతర గేయం భారతీయులందరిని ఏకతాటిపై తీసుకురావడమే కాకుండా అదే స్ఫూర్తిని రగిలిస్తున్న వందేమాతర గీతాన్ని మనమందరం పాడుకోవడం ఎంతో గర్వకారణమని రామన్నపేట పోలీసులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎస్సై డి నాగరాజు , స్థానిక ఎమ్మార్వో, విద్యార్థిని విద్యార్థులు , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చెత్త డంపింగ్ యార్డ్ నుండి ప్రజలను కాపాడండి

**చిట్యాల : (నవంబరు 7) అక్షర కలం**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో చెత్త డంపింగ్



యార్డ్ స్థలం రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కెటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిసి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. శివనేనిగూడెం గ్రామంలోని 355 సర్వే నంబర్ లో మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి లో చెత్తను మొత్తం డింపింగ్ చేయడం వల్ల దుర్వాసన రావడమే కాకుండా, దోమలు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్నీ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.

# పొట్టకూటి కోసం కూలీలు ప్రమాదాలకు ఎదురీదుతూ ప్రయాణం...

**పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, బొలెరోలు...**

**- ప్రజలప్రాణాలతో చెలగాటం,ప్రయాణికులకు రక్షణ కరువు.**

**- అర్హత లేకుండానే డ్రైవింగ్,మితిమీరిన వేగంతో ప్రయాణం**





**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,07.**

ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కిష్టాపూర్ కొండాపూర్ గ్రామాల నుంచి నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై అనుమతి లేకుండా మితిమీరిన వేగంతో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఇష్టానుసారంగా తిరుగుతున్న ఆటోలు. బొలెరా గూడ్స్ వాహనాల్లో ప్రజల ప్రాణాలకు రక్షణలేకుండా పోతోంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిబంధనల మేరకు ఆటోలు, ఇతర వాహనాలు నడిపేందుకు ఆర్టీవో కార్యాలయం నుంచి లైసెన్సులు పొందాలి. లైసెన్సులు లేకున్నా ఆటోలు మరియూ ఇతర ట్రాన్స్ పోర్ట్ వాహనాలు ట్రాక్టర్లు నడుపుతున్నందున రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిత్యం ధన్వాడ మండల కేంద్రం నుంచి అనేక వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేస్తూ ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధన్వాడ మండల పరిధిలో ఆటోలు, బొలెరా సంఖ్య గణనీయంగా పెరిగింది. చుట్టు పక్కల పలు గ్రామాల నుంచి మండల కేంద్రాలకు బస్సులు వెళ్లలేకపోవడంతో ప్రతిరోజు పదుల సంఖ్యలో ప్రజలు ఆటోల బొలెరా మీద ఆధారపడి ప్రయాణం సాగిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో.బొలెరా డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నలబై మందికి పైగా ఎక్కించుకుని వెళుతున్నారు. పెరుగుతున్న ప్రమాదాలు అనుభవం, లైసెన్సు లేకుండా ఆటోలు బొలెరోలు నడపటంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఆటోలు గూడ్స్ వాహనాలు నడపాలి. అయితే ఇక్కడ మైనర్లు సైతం వాహనాలు నడుపుతున్నారు. ఫలితంగా పట్టణంలో తరుచూ ప్రమాదాలు జరగుతున్నాయి. ఉదయం, సాయంత్రం సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అదేవిధంగా బోలేరా డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. డ్రైవర్ల టాప్ పైన కూర్చుని ప్రయాణించేందుకు అనుమతి లేదు.వివిధ గ్రామాలనుంచి నిత్యం అనేక మంది ప్రజలు కూలీ పనులకు గూడ్స్ వాహనాలు అయిన ట్రాలీలలో ట్రక్కులలో సుమారు ముప్పయి నుంచి ఎనభై మంది వరకు ప్రయాణం సాగిస్తూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు.ఇలాంటి సందర్భాల్లో ప్రమాదం జరిగితే భాధ్యత ఎవరిది అని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రజల అవసరాలను వాహనదారులు సైతం ఆసరాగా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ మరియూ ఇతర శాఖల అధికారులు స్పందించి అనుమతి లేకుండా ప్రయాణికులను కూలీలను తరలిస్తున్న వాహనాలను నియంత్రించి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి

**పేటలో అట్టహాసంగా యువజనోత్సవాలు.**





**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,07.**

విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు కళా రంగాలలోనూ రాణించి ప్రతిభ చాటాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ (పోలేపల్లి) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక / సైన్స్ మేళా నిర్వహించారు. ముందుగా వందేమాతర గీతం 150 వ వార్షికోత్సవం పురస్కరించుకుని అందరూ సామూహిక వందే మాతరం గీతాన్ని ఆలపించారు. తర్వాత స్వామి వివేకానంద చిత్ర పటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీ .వై.ఎస్. ఓ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన డీ పీ ఆర్ వో రషీద్ మాట్లాడుతూ.. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా వెంకటేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వచ్చారని, ఓ వైపు విద్యార్థులను క్రీడా రంగాలలో ప్రోత్సహిస్తూనే మరో వైపు యువ కళాకారులను ఎంపిక చేసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని వారు ప్రతిభ చాటేలా తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. వక్త నారాయణరెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కుటుంబాలన్నీ రైతు కుటుంబాలేనని, అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఇలాంటి కళా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. దేశం ముందు, కుటుంబం తర్వాత అనే నైజంతో నేటి యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఏవీ లేవని, కానీ ప్రస్తుతం చదువు, ఆటలు, కళలు ఇలా ఎన్నో అంశాలు నేర్చుకునే అవకాశం నేటి విద్యార్థులకు ఉందని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు అని ఆయన కొనియాడారు. వివేకానందుడు అంటే వివేకం ఆనందం కలిసిన యువకుడు అని చెబుతూ.. వివేకం ఉంటేనే ఆనందం వస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి సైన్స్ మేళా, కళాకారుల ఎంపిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభ చాటాలని సూచించారు. విద్యార్థుల పరంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటికీ తమ ఉపాధ్యాయ సంఘం తరపున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు నృత్యం, చిత్రలేఖనం, వ్యాసరచన, సైన్స్ ఫెయిర్ ఎంపిక పోటీలను నిర్వహించగా పోటీలలో పాల్గొన్న జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ అంశాలలో చక్కటి ప్రతిభ కనబర్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ హెచ్ ఎం ల సంఘం అధ్యక్షులు నిజాముద్దీన్, తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ,బాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, ఫర్వీన్ బేగం, అనంత సేన, అక్తర్ పాషా, మౌలానా, న్యాయ నిర్ణేతలు సంగ నర్సింహులు, నర్సప్ప, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.



**అక్షర కలం,/నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్,07**

మక్తల్: మక్తల్ లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా శిబిరంలో సుమారు 80 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా.నలబై కంటి శస్త్ర చికిత్స కేసులు నమోదు అయ్యావని.వారికి పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి లయన్స్ క్లబ్ మక్తల్ బీమా వారు తరలించి ఆపరేషన్లు ఉచిత మందులు కంటి అద్దాలు సమకూర్చి వారిని స్వగ్రామాలకు చేరుస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి వేలాదిమందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పలు సేవా కార్యక్రమాలు సైతం చెస్తున్నామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోనల్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్, రమేష్ రావు, బి.అంబాదాస్ రావు, బి. రమేష్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రచారం చేస్తున్న మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొ హీనుద్దీన్ ...

**కొల్చారం, నవంబర్ 07( అక్షర కలం):-**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రచారం చేస్తూ టీ తాగుతున్న నాయకులు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొహీనుద్దీన్ చాయ్ హెూటల్లో ప్రచారం చేస్తూ నవీన్ యాదవ్ మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేయాలని మొ హీనుద్దీన్ చదువుతున్న టీ తాగుతున్న ప్రజలకు చెప్పారు. అలాగే కొద్దిసేపు హెూటల్లో కూర్చొని వచ్చిన ప్రజలకు చేతి గుర్తుకి ఓటు వేసి నవీన్ యాదవ్ గెలిపించాలని తెలిపారు. ఈ ప్రచారంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం - 150 సంవత్సరాల గీతాలపన వేడుక:

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్: 07.**






మరికల్ యువక మండలి ఆహ్వానం మేరకు మరికల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో వందేమాతరం కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగాభారతమాతకు అంకితభావంతో గీతాలపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యజమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మరియు అఖిలపక్ష నాయకులు విశేషంగా పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మరికల్ ఎస్.ఐ. రాములు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.తన మాటల్లో వందేమాతరం అనే నినాదం మన భారతమాత పట్ల ఉన్న ప్రేమకు ప్రతీక. ఈ గీతం దేశభక్తిని నింపిన జ్వాల. ప్రతి విద్యార్థి తన జీవితంలో ఈ నినాదం స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవలో ముందుండాలని విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపారు.వందేమాతరం కేవలం గీతం కాదు, అది మన జాతి గౌరవానికి ప్రతీక. విద్యార్థులు ఈ గీతం ద్వారా తమలోని భారతీయతను సజీవంగా ఉంచుకోవాలిలిఅని ఉత్సాహపూర్వకంగా వివరించారు.ఇక ఎం ఈ ఓ మిర్జా కాలీముల్లా సార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఒకే వేదికపై చేరి దేశభక్తి గీతాల కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ భావనను బలపరుస్తాయి,అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ముఖ్యంగా జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రిన్సిపల్ నాగరత్నం మేడం గారు మరియు ఇంచార్జి ఉపాధ్యాయలు ప్రభుత్వ పాఠశాలలు మరియుప్రవైట్ పాఠశాల యజమానులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, యువకులకు, విద్యార్థులు, మరియు గ్రామ ప్రజలకు, పత్రికా విలేకరులు మరికల్ యువకమండలి తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమం “వందేమాతరం” నినాదాలతో మార్మోగి, దేశభక్తి ఉత్సాహంతో నిండిపోయింది.భారతమాత పట్ల గర్వాన్ని వ్యక్తపరిచే ఈ వేడుక మరికల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వందేమాతరం గీతం ఆలపించిన విద్యార్థులు....



**కొల్చారం, నవంబర్ 07 (అక్షర కలం):-**

స్వాతంత్రోద్యమంలో వందేమాతర గేయం ప్రజల్లో స్ఫూర్తి నింపిందని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వందేమాతర గీతం ఆలపించి వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొల్చారం లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమానికి కొల్చారం తహసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసాచారి మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బెంగాలీ రచయిత బకిం చంద్ర చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవల నుండి వందేమాతరం గేయాన్ని తీసుకొని స్వాతంత్ర ఉద్యమం లో పాడారన్నారు. ఈ గీతం స్వాతంత్రోద్యమానికి శక్తినిచ్చిన గీతం అన్నారు. జాతిని స్వాతంత్ర ఉద్యమం వైపు ఉత్తేజపరిచిన గీతం అన్నారు. స్వతంత్ర సమరయోధులు జైలు లలో కూడా వందేమాతర గీతం ఆలపించి ఉత్తేజం పొందారన్నారు అలాంటి గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడల వందేమాతర గీతం ఆలాపించేలా ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నాటి స్వతంత్ర సమరయోధులకు స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అనురాధతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు.

## మద్యం సేవించి పట్టుబడిన శ్రీను...


**రెండు రోజుల జైలు శిక్ష విధించిన నిడనూరు కోర్ట్..**

**అక్షర కలం నాగార్జున సాగర్...**



నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన మేడబోయిన శ్రీను అనే వ్యక్తికి శుక్రవారం నాడు నిడమనూరు కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. ఎస్.ఐ.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 30 న తెలంగాణ సరిహద్దు ప్రాంతం కొత్త వంతెన చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నాగులారం మండలం సుబ్బారెడ్డి పాలెం గ్రామానికి చెందిన మేడబోయిన శ్రీను (45)ను అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా 550 %ఎస్త్ర% రావడంతో శ్రీను ను అదుపులోకి తీసుకోవడంజరిగింది.శుక్రవారం నిడమనూరు కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు మెజిస్ట్రేట్ స్వప్న రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని స్థానిక ఎస్ఐ తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందే మాతరం"



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్, అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగు

. అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు

. అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



అక్షర కలం/ భద్రాద్రి ప్రతినిధి:

గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్,ఎస్సై సుమన్ కానిస్టేబుళ్ళు హుస్సేన్,అబ్బురాములు పాల్గొన్నారు.

# సామూహికంగా వందేమాతరం గేయాలాపన

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం వందేమాతరం రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ శ్రీమతి విద్యా చందన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు.ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.



## పౌరులలో దేశభక్తి భావన పెంపొందించేందుకు

# వందేమాతర జాతీయ గీతం






## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని, బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు. వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం... ఏ ఎస్ పి.విక్రమ్ సింగ్




అక్షర కలం/భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం "చైతన్యం %-% డ్రగ్స్ పై యుద్ధం" పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. భద్రాచలం జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. విద్యార్థులు, పోలీసు సిబ్బంది, సామాజిక సేవా సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రమ్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, వారందరితో ప్రతిజ్ఞ చేయించి, యువత మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్ ఐ. లు సతీష్, శ్యామ్ ప్రసాద్,ట్రాఫిక్ ఎస్ ఐ తిరుపతి, సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులతో,యువకులు పాల్గొన్నారు.

# విద్యకు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం... కుసిన కార్తిక్

అక్షర కలం /భద్రాచలం



పేద విద్యార్థులైన తెలంగాణఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా వారిని విద్యకు దూరం చేయాలని చూస్తున్నదని ఖజానాలో డబ్బులు లేవు అని బుకాయిస్తున్నదని ప్రజా సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కుస్సినా కార్తీక్ విమర్శించ్చారు. ఈ సందర్భంగా కార్తీక్ ఒక ప్రకటనలో మాట్లాడుతూపదమూడు లక్షల మంది విద్యార్థుల ఫీజు పెండింగ్లో ఉండటం వలన వారి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, డబ్బు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం హస్యాస్పదం అని ఆయన అన్నారు.ఒకపక్క ఒక్కో విద్యార్థికి ముప్పై ఐదు వేల చెల్లించవలసి ఉండగా గత రెండేళ్లుగా కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేటు పాఠశాలలో ప్రశ్నార్థకంగా మారుతున్నదనీ ఆయన అన్నారు. మరోపక్క ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితిలో కాలేజీ యజమాన్యాలు ఉన్నాయి.ఫీజు రీయింబర్స్మెంట్స్ స్కాలర్షిప్ కోసం ప్రభుత్వం చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం పన్నెండు వేల కోట్లు టోకెన్లు ఇచ్చింది కానీ దీపావళి నాటికి మూడు వందల కోట్లు మాత్రమే విడుదల చేసిన తన అలవాటుగా వాగ్దాన బంగానికి పాల్పడింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీఎంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన పేర్కొన్నారు . తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్లు పైచిలుక బకాయిలను చెల్లించాలని లేనియెడల తెలంగాణ నిరుపేద విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా వందేమాతరం వేడుకలు.

- భారతీయ విద్యా నికేతన్ హై స్కూల్ ధన్వాడ.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్,07.

ధన్వాడ: ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల భారతి విద్యానికేతన్ లో జాతీయ గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వందేమాతరం వేడుకల సందర్భంగా వందేమాతరం గీత రచన రచయిత బంకి చంద్ర చటర్జీ గురించి వివరించారు. 18 75 వ సంవత్సరం నవంబర్ 7న వందేమాతర గీతం రచించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా జాతీయగీతం ఆలపించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవా వేడుకలు ధన్వాడ మండలం లోని భారతి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ బి విజయలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు జరుపుకున్నారు. ఈ జాతీయ గీతం జాతీయ ఐక్యతకు చిహ్నమని చెప్పుకొచ్చారు.




# జిల్లా యువతకు మరో శుభవార్త

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

అక్షర కలం/భద్రాచలం



భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో యన్ ఎస్ టి ఐ, ఎఫ్ ఎఫ్ ఎస్ సి మరియు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒరియంటేషన్, డ్రాయింగ్, ఆప్టిట్యూడ్, ప్రాక్టికల్ మరియు ఇంటర్వ్యూ పరీక్షలలో పొందొమ్మిది మంది అభ్యర్థులు మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్ శిక్షణకు హైదరాబాద్ యన్ ఎస్ టి ఐ, ఎఫ్ ఎఫ్ ఎస్ సి లో ఎంపికయ్యారు.ఎంపికైన అభ్యర్థుల కోసం ఒక్కొక్కరికి రూ.ఐదువేల రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుంది, అలాగే శిక్షణ కాలమంతా ఉచిత వసతి మరియు భోజనం కల్పించబడతాయని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గారు తెలిపారు.రాజమండ్రిలో శిక్షణకు పదకొండు సీట్లు శనివారం ఎంపికఅదనంగా, రాజమండ్రిలో ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ శిక్షణ కోసం పడకుసీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి శనివారం ఉదయం పది గంటలకు కలెక్టరేట్లో రూమ్ నెంబర్ ఎస్- ఇరవై ఒరియంటేషన్ మరియు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బి సి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె యుంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ తో సహా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్,కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. ప్రతి నెల



పనులను పర్యవేక్షించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్జె.శ్రీనివాస్ ను ఆమె ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యుంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# వందేమాతర గీతం అన్ని తరాలకు స్ఫూర్తి మంత్రం



**అక్షర కలం, ఆమనగలు :**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిపై బిజెపి నాయకులు, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతా ఉదయం 10 గంటలకు సామూహిక గేయాన్ని ఆలపించాలన్న పిలుపుమేరకు వందేమాతరాన్ని ఆలపించామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేతలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో వందేమాతరం ఆలపన



**అక్షర కలం, ఆమనగలు :**

వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీలో కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. దేశభక్తిని ప్రబోధించే విధంగా, రచించిన ఈ వందేమాతరం గేయాన్ని మర్చిపోకుండా, స్ఫూర్తిని నింపే విధంగా ఉండడాన్ని దేశవ్యాప్తంగా వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, విద్యార్థులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బ రూప మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప ఆకస్మిక మరణ వార్త తెలుసుకునీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబ్బ రూప కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఆమె మృతి పార్టీకి తీరనిలోటు అని వ్యాఖ్యానించారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ....**

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బరూప ఆకస్మిక మరణం పట్ల డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సంతాపం తెలిపారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనతో పాటు చురుకుగా పాల్గొన్నదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన దుబ్బ రూప ఆ కార్యక్రమం విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేశారని అన్నారు. దుబ్బ రూప మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# దుబ్బ రూపకు నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్

**అక్షరకలం నల్గొండ టౌన్**

ఎల్వీ నగర్, ఓమ్ని హాస్పిటల్ లో నల్గొండ టౌన్ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సతీమణి దుబ్బ రూప మృతదేహానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చారు. మహిళ కాంగ్రెస్ నాయకురాలిగా చురుకుగా పని



చేసే దుబ్బా రూప శుక్రవారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా చనిపోయారు. రూప మరణం చాలా బాధాకరమని, ఆమె చనిపోవడం చాలా దురదృష్టకరమని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భార్య మృతితో శోకంలో ఉన్న దుబ్బా అశోక్ ను సుఖేందర్ రెడ్డి ఓదార్చి, ధైర్య చెప్పారు.

# ర్యాగింగ్ చట్టరీత్యా నేరం.. వారిపై క్రమశిక్షణ చర్యలు

**మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు ఫిర్యాదు అందలేదు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుంది**

**విద్యార్థులను హెచ్చరించిన కలెక్టర్**

**ఇకపై గదులను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని వెల్లడి**

**సమస్యలుంటే జిల్లా యంత్రాంగానికి తెలపాలని సూచన**

**వైద్య కళాశాలను సందర్శించిన కలెక్టర్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ , నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.

# రోడ్డున పడ్డ విద్యార్థులు

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుస్తకాలతో నిరసన**

**ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**




స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యల తో ప్రభుత్వం చర్చలు చర్చలు జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ ఉపాధ్యక్షులు నవదీప్, డివిజన్ నాయకులు రియాజ్ లు డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట పుస్తకాలను చదువుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా డిగ్రీ, పీజీ, బీ ఫార్మసీ, బీటెక్, కాలేజీల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కళాశాల యజమాన్యాలు నిరవధిక సమ్మె చేస్తుండడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు రోడ్డుపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలని విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలు, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వవలసిన ప్రభుత్వాలే విద్యార్థుల పైన కక్షగట్టి పేద మధ్యతరగతి విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ విద్యార్థులను చదువుకు దూరం చేయడం బాధాకరమన్నారు. పరీక్షల సమయంలో కళాశాలలు నడవకుండా సిలబస్ పూర్తి కాకుండా విద్యార్థులు ఏ విధంగా పరీక్షలు రాసి పాస్ అవుతారని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి బడుగు బలహీన విద్యార్థుల చదువులు ముందుకు పోయే విధంగా ప్రభుత్వం ప్రవేట్ కళాశాల యజమాన్యాలతో చర్చలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు సంవత్సరం చదువు వెనుకబడి ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు నిరంతరాయంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, చైతు, వెంకట్, అఖిల్ రమేష్, హరి, కృష్ణ, కళ్యాణ్, రామ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మాగంటి సునీతమ్మకు మద్దతుగా ప్రచారం....

**కొల్చారం, నవంబర్ 07( అక్షర కలం ):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం బిఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైక రి శ్రీకాంత్ , అవినాష్ గౌడ్, కట్ట నవీన్ గౌడ్ కలిసి బి ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి మాగంటి సునీతమ్మకు మద్దతుగా శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గం లోని 374/ 373 / 375 వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైఖరి శ్రీకాంత్ మాట్లాడుతూ మాగంటి సునీతమ్మ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని శ్రీకాంత్ తెలిపారు. మూడు వాడల్లో బి ఆర్ఎస్ కు అభ్యర్థి మాగంటి సునీతమ్మకు మంచి స్పందన ఉందని వార్డు ల ప్రజలు తెలిపారని ఆయన అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి జూబ్లీహిల్స్ నియోజకవర్గం కష్టాల్లో పడిందని వివిధ వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ వి యూత్ నాయకులు బైకరి శ్రీకాంత్ , అవినాష్ గౌడ్ నవీన్ గౌడ్ లతో తెలిపారని వారన్నారు. తప్పకుండా మాగంటి సునీతమ్మ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వారు తెలిపారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై అధికారుల ఆకస్మిక దాడులు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు, దుకాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారని అందిన సమాచారం మేరకు నల్గొండ మున్సిపల్ అధికారులు శుక్రవారం నల్గొండ పట్టణం లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనేక దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.12,000 జరిమానా విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పౌరులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. పునర్వినియోగపరచగల వస్తువులను ఉపయోగించడం ద్వారా శుభ్రమైన, పచ్చని నల్గొండ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ గడ్డం శ్రీనివాస్, ట్రేడ్ లైసెన్స్ టీంలు, జవాన్లు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955